నవతెలంగాణ
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం 22 మే 2023





ఘనంగా తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ

నవతెలంగాణ జగదేవపూర్: జగదేవపూర్ మండల పరిధిలోని పీర్లపల్లి గ్రామంలో ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమం స్థానిక రజక సంఘము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జగదేవపూర్ మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ సబ్బండ వర్గాల విముక్తి కోసం వీరోచితంగా పోరాటం చేసి దొరలు, దేశ్‌ముఖ్ లను తరిమికొట్టిన చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని కొనియాడారు. ఈ క్రమంలో అన్ని వర్గాల ప్రజలు ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని గౌరవించడం ఆమె పోరాటానికి నిదర్శనమన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజల సహకారంతో చాకలి ఐలమ్మ విగ్రహాలను నెలకొల్పుటకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. పీర్లపల్లి గ్రామంలోని మడలేశ్వర రజక సంఘం ఆధ్వర్యంలో విగ్రహ నిర్మాణం కోసం రజక సంఘం నాయకులు, సభ్యులు గత కొన్ని నెలల నుంచి కృషి చేసి స్థానిక బస్టాండ్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహాన్ని దాత కేసిరెడ్డి రామచంద్ర రెడ్డి పూర్తి ఆర్థిక సహాయంతో ప్రతిష్ఠించారు. ఐలమ్మ మనవడు పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రయ్యతో పాటు ఆమె కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యదవరెడ్డి, ఎంపిటిసి మహేందర్ రెడ్డి, మండల గౌరవ అధ్యక్షులు అకారం నర్సింలు, రజకసంఘము ఉపాధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పదేళ్లలో వందేళ్ల అభివృద్ధి

- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ - సిద్దిపేట

పదేళ్లలో వంద సంవత్సరాల అభివృద్ధి ప్రజల కళ్ల ముందు ఉంచామని, అభివృద్ధిలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చామని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ విద్యార్థి విభాగం నాయకులతో మంత్రి ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పల్లెకు.. ప్రతి ఇంటికి మనం చేసుకున్న అభివృద్ధి తెలియజేసే బాధ్యత విద్యార్థి విభాగం నాయకులదే అన్నారు. పల్లె పల్లె న విద్యార్థి విభాగం ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని సూచించారు. సిద్దిపేట విద్యాలయాలకు నిలయమని, ఎన్నో విద్యాలయాలు సిద్దిపేటలో ఏర్పాటు చేసుకున్నామని , ఒక మహిళ డిగ్రీ కాలేజ్, పీజీ కాలేజ్ కావాలంటే ఒక నాడు ముఖ్యమంత్రుల చుట్టూ , మంత్రుల చుట్టూ తిరిగినా కాలేని పరిస్థితి... నేడు సిద్దిపేటలో లేని విద్య లేదన్నారు. ఇక అభివృద్ధి లో సిద్దిపేట ను చూసి ఇంకోరు నేర్చుకొని పోయే విధంగా అంటే అభివృద్ధిలో అధ్యయన కేంద్రం.. ప్రయోగశాలగా చేసుకున్నామన్నారు. విద్యార్థి ఆత్మీయ సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో



మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు మెరుగు మహేష్, నియోజకవర్గ అధ్యక్షుడు శ్యామ్ యాదవ్, కన్వీనర్ రామ్మోహన్ , పట్టణ బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు మహిపాల్ గౌడ్, అన్ని మండలాల అధ్యక్షులు , కన్వీనర్ లు నియోజకవర్గ బి ఆర్ ఎస్ వి కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అన్నదానం



నవ తెలంగాణ - సిద్దిపేట

నాగు బండి నవీన్ కుమార్ హారతిల కుమారుడు ప్రద్యుమ్న పుట్టినరోజు సందర్భంగా స్థానిక వైశ్య భవన్ లో గోసేవ, నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం, పండ్లు, బ్రెడ్లు అందజేసినట్లు వాసవీ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ పూల్లూరు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ యదశ్రీనివాస్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు కృష్ణవేణి, యూత్ క్లబ్ అధ్యక్షులు అరవపల్లి హరికిరణు, సెక్రెటరీ చకీలమ రవి, మర్యాల వీరేశం, తమ్మిశెట్టి వీరేశం, శ్రీనివాస్, నాగు బండి నవీన్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో శనివారం రాత్రి ఎరుకల కనకయ్య అనారోగ్యంతో మరణించారు. గ్రామ అభివృద్ధి కమిటీ మృతుడి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు దహన సంస్కారాలకు అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొత్తకొండ పోశెట్టి, వార్డు సభ్యులు పత్తిపాక లావణ్య త్రిమూర్తి,ఇల్లందుల లావణ్య రమేష్,చుంచు రజిత రాజకుమార్,కమిటీ సభ్యులు ఇల్లందుల జంపయ్య, గంగాధరి రాజయ్య(బోరింగ్), గద్దల శ్రీనివాస్ కొలుగురి రాజయ్య, ఇల్లందుల శ్రీనివాస్,ఎరుకల లింగన్న,కారొబార్ చుంచు పరశు రాం తదితరులు పాల్గొన్నారు.

ఆకారంలో బూత్ కమిటీల ఎన్నిక



నవతెలంగాణ దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని ఆకారంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన బూత్ కమిటీ అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో 5 వ బూత్ కన్వీనర్ బీమరి స్వామి,6వ బూత్ కన్వీనర్ దమ్మన్నపేట పర్ష గౌడ్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాస నాగభూషణం, ఎంపిటిసి లక్ష్మి నారాగౌడ్, ఉప సర్పంచ్ మహేందర్ గౌడ్, ఆకారం గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు పాక రాజు,బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు డప్పు శేఖర్, ఆకారం గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు మర్కంటి నవీన్, ఆకారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పందిల్లలో పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలోని శ్రీవేకనంద గురుకుల విద్యాలయం 1999 -2000 విద్యా సంవత్సరంలో చదువుకున్న పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీమయ సమ్మేళనం నిర్వహించారు. 23 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకోవడం హర్షం వ్యక్తం చేశారు. శ్రీవేకనంద గురుకుల విద్యాలయంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రస్తుతం ఉన్న స్థానంలోనే కాకుండా మరింత ఉన్నతి సాధించాలని ప్రధాన ఆచార్యులు చిట్టి గోపాల్ రెడ్డి ఆకాంక్షించారు.

నాణ్యమైన విత్తనాలను అమ్మాలి



నవతెలంగాణ-నంగునూరు

నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ కోరారు. నంగునూరు మండలంలోని విత్తన డీలర్లకు సమావేశం నిర్వహించి సూచనలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడువు ముగిసిన విత్తనాలను అమ్మ రాదని పేర్కొన్నారు. రైతులకు తప్పనిసరి బిల్లు ఇవ్వాలని ఆదేశించారు.ముఖ్యంగా డీలర్లు నాణ్యత ప్రమాణాలు సరిగా ఉన్న విత్తనాలను మాత్రమే రైతులకి అమ్మాలని తెలిపారు. విత్తన చట్టం 1983 ప్రకారం నియమ నిబంధనలకు లోబడి విత్తనాలు అమ్మాలన్నారు.

ప్రజాస్వామ్య పద్ధలో ఎన్నికలు నిర్వహించాలి



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట తంజీమ్ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని సిద్దిపేట ముస్లిం యువత డిమాండ్ చేశారు. ఆదివారం తంజీముల్ మసాజిద్ లో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత పురాతనమైన ముస్లిం సంఘం గా గుర్తింపు పొందిన తంజీమ్ కొంత మంది స్వార్థపూరిత నిర్ణయాల వల్ల ముస్లిం సమాజానికి మేలు జరగడం లేదని అన్నారు. 2016 నుండి సిద్దిపేట వార్డులలో ఉన్న మస్జీద్ లలో సదర్ లను ఎన్నికల పద్దతిలో కాకుండా ఇష్టమున్నవారిని సెలక్షన్ చేసే పద్దతిలో నిర్వహిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అబాసుపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం సమాజ హితం కోసం ,ఈ సారి ఎన్నికలు ప్రజాస్వామ్య పద్దతిలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షములో సిద్దిపేట ముస్లిం యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అలీ, అజీమ్, సద్దాం, పాషా, అతీక్, వివిధ వార్డులో నుండి వచ్చిన యువత పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం

నవ తెలంగాణ - సిద్దిపేట

రాజీవ్ గాంధీ సూచించిన ఆశాయలను కొనసాగిస్తామని కాంగ్రెస్ నాయకులు దరిపల్లి చంద్రం, అత్తూఇమామ్ అన్నారు. ఆదివారం రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా పొన్నాల వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రయోజనాల కోసం ఎన్నో ఆర్థిక సంస్కరణ తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ , రాజీవ్ గాంధీకి దక్కుతుందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా ప్రధాని మోదీ నోట్లను రద్దు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంప మహేందర్, ముద్దం లక్ష్మీ , నాయిని నరసింహారెడ్డి, దాస అంజయ్య , మార్క సతీష్ గౌడ్ , బిక్షపతి, రాగుల కనకయ్య, మెరుగు రాజు రజినీ , స్రవంతి , రజిని, ఫయాజ్ పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు కలిమొద్దీన్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గోపి కృష్ణ, నాయకులు గోటి బాబేస్, గుర్రం అంజిరెడ్డి, మున్నా, వాహబ్, మహేందర్, రాజేశం గౌడ్, శివ, అనిల్, అజ్మత్, విజయ్.తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -గజ్వేల్: దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేశారని పిసిసి డెలిగేట్ సభ్యులు మాదాటి జస్వంత్ రెడ్డి అన్నారు. ఆదివారం



రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేశ ప్రజలకు ఎన్నో సేవలు అందించి ఎంతోమందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ కి ఉందన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బూరుగుపల్లి కృష్ణారెడ్డి, మహమ్మద్ అస్గర్, శ్రావణ్ కుమార్, నాగరాజు, నదీమ్ ఖాన్, ప్రశాంత్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నర్సారెడ్డి వర్గం ఆధ్వర్యంలో..

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి వర్గీయులు ఆదివారం రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మునగారి రాజు, నక్క రాములు, గుంటుక శ్రీనివాస్, లక్ష్మణ్, నేత



నాగరాజు, మాజీ ఎంపిటిసి యాదగిరి, ఎస్సీ సెల్ నాయకులు శివ, మైనార్టీ నాయకులు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-చేర్యాల: కర్ణాటక ఎన్నికల ఫలితాలే తెలంగాణ రాష్ట్రంలో వస్తాయని కాంగ్రెస్ చేర్యాల పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు అన్నారు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా టి పి సి సి మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య వర్గీయులు పట్టణ అధ్యక్షుడు చిరంజీవులు ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చెవిటి లింగం,పార్టీ సీనియర్ నాయకుడు తుమ్మల పల్లి సంజీవులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె రమేష్ గౌడ్, నాయకులు కాటం శ్రీనివాస్, పిన్న మౌళి, కూరెళ్ల యాదగిరి, చింతల మల్లేశం, తుమ్మలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట : మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ





రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని ఆదివారం అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, గుడాటి పల్లె సర్పంచ్ బద్దం రాజి రెడ్డి, అక్కన్నపేట టౌన్ అధ్యక్షులు చింతల మల్లారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవునూరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల సంజీవరెడ్డి,ఎండి అక్బర్, తంగళ్ళపల్లి పర్శరాములు, మట్టెల కనకయ్య, లింగాల శాంతయ్య, కరెంటోతు రవి నాయక్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

370 రద్దుతో భారతదేశంలో కాశ్మీర్ విలీనం

కేంద్ర పాడి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి పురుషోత్తం

నవ తెలంగాణ- గజ్వేల్

ప్రధాన మోడీ అమిత్‌షాలు 370 రద్దు చేయడం వల్ల కాశ్మీర్ భారతదేశంలో విలీనం అయిందని కేంద్ర మచ్చ పశుసంవర్ధక పాడి పరిశ్రమ శాఖ మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభమైన పార్లమెంటు ప్రవాస్ యోజన- యువ ములాఖత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. గజ్వేల్ అనే పదానికి గుజరాత్ రాష్ట్రంలో ఒక అర్థం ఉందని, ఇనుమును కరిగించి పెరగడం తయారు చేసే ప్రక్రియను గజ్వేల్ అంటారని, ప్రధాని మోడీ కృషి వల్ల ఇంటర్నేషనల్ డిజాస్టర్ సెంటర్ భారతదేశంలో రావడం సంతోషంగా ఉందన్నారు. మోడీ సారథ్యంలో ఇంటర్నేషనల్ సోలార్ కేంద్రంగా భారత్కు రానుందని అసాధ్యమైన పనులను సుసాధ్యం చేసిన ఘనత బిజెపి పార్టీది



అన్నారు. దేశ స్వతంత్రం కోసం అమరులు ప్రాణాలు త్యాగం చేసిన విధంగా యువత దేశం కోసం పాటుపడాలని మరోసారి బిజెపి అధికారంలో రావడానికి కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు సూచించారు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

- కేఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజక్కపేటలో ఉచిత హెల్మెట్ల పంపిణీ

నవతెలంగాణ దుబ్బాక రూరల్

'రోడ్డు ప్రమాదాల బారినుంచి హెల్మెట్ ప్రాణాలను రక్షిస్తుంది. బాధ్యతాయుతంగా వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణించాలి. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం, నేరం' అని సిద్దిపేట జిల్లా అడిషనల్ డీసీపీ(అడ్మిన్) మహేందర్ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామంలో మనకోసం కేఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కోమటి రెడ్డి రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో తన స్వగ్రామం రాజక్కపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి సిద్దిపేట అడిషనల్ డీసీపీ(అడ్మిన్) మహేందర్, దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ, ఎస్ఐ మహేందర్, సర్పంచ్ పెరుగు పద్మ, ఉపసర్పంచ్ గంధం ఊర్మిళ, ఎంపీటీసీ సభ్యురాలు కోమటి రెడ్డి మమత హాజరయ్యారు. అనంతరం గ్రామస్తులకు, యువతకు హెల్మెట్ ధరించి ప్రయాణించడంలో కలిగే లాభ, నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా సిద్దిపేట అడిషనల్ డీసీపీ(అడ్మిన్) మహేందర్ మాట్లాడుతూ కోమటిరెడ్డి రజనీకాంత్‌రెడ్డి కేఆర్ఆర్ ఫౌండేషన్ స్థాపించి మంచి మనసుతో రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించి, ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేయాలన్న నిర్ణయాన్ని అభినందించారు. గతంలో హెల్మెట్ లేకుండా ప్రయాణించి, రోడ్డు ప్రమాదాల భారీన పడి వాహనదారులు లక్షలు ఖర్చు చేసిన ప్రాణాలు కాపాడుకోలేక మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. అలాంటి ప్రమాదాలు యువత పడకుండా.. ట్రాఫిక్ నియమాలు నిబంధనలు పాటిస్తూ.. హెల్మెట్ ధరించి జాగ్రత్త ప్రయాణించాలని సూచించారు. హెల్మెట్, సరైన ధ్రువ పత్రాలు కలిగి ఉండి ప్రతి ఒక్కరూ ప్రయాణించాలని, లేనిపక్షంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.



కేఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి రజనికాంత్ రెడ్డి మాట్లాడుతూ పుట్టిన ఊరికి, మండలానికి మంచి చేయాలనే సంకల్పంతో మనకోసం కేఆర్ఆర్ ఫౌండేషన్ స్థాపించామన్నారు. మూఢనమ్మకాల నిర్మూలన, ఆత్మహత్యలు, ప్రమాదాల నివారణకు ఉపయోగపడే వాటితో పాటు మరెన్నో ప్రజా సేవా కార్యక్రమాలు చేయాలన్న తపనతోనే మనకోసం కె.ఆర్.ఆర్ ఫౌండేషన్ ద్వారా సేవలందించడమే లక్ష్యమన్నారు. ఇటీవల తొర్నాలలో దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చేర్వపూర్ వార్డ్ కి చెందిన ఇద్దరూ యువకులు హెల్మెట్లు లేని ప్రయాణం చేసి మృతి చెందారని... ఆ సంఘటన ప్రభావం వల్లే తాము ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ వర్గంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామంలో మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తానని తెలిపారు. హెల్మెట్ ధరించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలనే లక్ష్యంతో సుమారు కోటి రూపాయలతో హెల్మెట్లు పంపిణీ చేశామన్నారు. అతర్వాత గ్రామ పంచాయితీ నుండి హెల్మెట్ ధరించి వహనదారులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముందు ముఖ్య అతిథులకు రజినీకాంత్ రెడ్డి శాలువాతో సన్మానించారు. రజినీకాంత్ రెడ్డి చేస్తున్న సేవలపై పలువురు అభినందనలు, ప్రశంసిస్తున్నారు .ఈ కార్యక్రమంలో కేఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు కోమటిరెడ్డి రాధా మనోహర్ రెడ్డి, పాతూరి మోహన్, ఇర్ధాం రజనీకాంత్ రెడ్డి, రెడ్డి. మోహన్ రెడ్డి, మూర్తి కరుణాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాను, తొగుట అనిల్,గ్రామస్తులు ,యువత ఉన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

ఒకరు అక్కడికక్కడే దుర్మరణం

నవతెలంగాణ దుబ్బాక రూరల్

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరు దుర్మరణం చెందారు. ఈఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని పెద్దగుండవెల్లి సబ్ స్టేషన్ దగ్గర్లోని బొంబాయి చంద్రయ్య పొలం మూలమలుపు వద్ద ఆదివారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బాక పట్టణానికి చెందిన పర్వతం సుధాకర్ మామిడి పండ్ల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఐతే తన చిన్నాన్న రాములుతో కలిసి మామిడి కాయలు అమ్మిన డబ్బుల కోసం దుబ్బాక నుండి సిద్దిపేట కు బజాజ్ సిటీ 110 ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా...



పెద్దగుండవెల్లి నుండి దుబ్బాకకు తన ద్విచక్ర వాహనం బజాజ్ ప్లాటీన పై ఆలేటి ప్రసాద్ వస్తుండగా మాలమలుపు వద్ద రెండు వాహనాలు బలంగా ఢీకొన్నాయి. ఈఘటనలో సుధాకర్(28) అక్కడిక్కడే మృతి చెందారు. ఆయన చిన్నాన్న రాములు, మరో ద్విచక్ర వాహన ప్రయాణికుడు ప్రసాద్‌కి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి దుబ్బాక ఎస్ఐ మహేందర్ చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ వారిని సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్ట్ నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని దుబ్బాక ఎస్ఐ మహేందర్ తెలిపారు.

జూన్ 5 రేషన్ డీలర్ల సమ్మెబాట


- రేషన్ డీలర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- ఎమ్మెల్సీ, ఎఫ్‌డీసీకి సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

రేషన్ డీలర్ల కు గౌరవ వేతనం అమలు చేసి బతుకుల్లో వెలుగు నింపేలా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చలు జరపాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డిలను గజ్వేల్ నియోజకవర్గ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఆదివారం మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి చైర్మన్ ప్రతాప్ రెడ్డికి రేషన్ డీలర్స్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్స్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు అజీజ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి అతి తొందరగా మా సమస్యకు తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించాలని కోరారు. గత తొమ్మిది సంవత్సరాల క్రితం రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తామన్న హామీ నేటికి నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రేషన్ డీలర్లకు న్యాయం చేస్తానని సీఎం కేసీఆర్ భరోసా కల్పించి మరిచారని గుర్తుకు చేశారు. వెంటనే గౌరవ వేతనం అమలు చేయాలని మీడియా ముఖంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామని పేర్కొన్నారు ఇక రేషన్ డీలర్లపై నిర్లక్ష్యం వహించిన, వచ్చే నెల ఐదవ తేదీ లోపు ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్లక తప్పదని వివరించారు. రేషన్ డీలర్లకు అడుగడుగున అన్యాయమే జరుగుతుందని తెలిపారు వెంటనే ఎమ్మెల్సీ ఎఫ్డిసి స్పందించి మంత్రి ,సీఎం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. బంగారు తెలంగాణలో రేషన్ డీలర్లు సైతం భాగస్వాములు అవుతారని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ రేషన్ డీలర్స్ అసోసియేషన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చెక్కల రమేష్, డివిజన్



సలహాదారులు చంద్రయ్య, బాల నరసయ్య, డివిజన్ కోశాధికారి వజీర్ ఖాన్, సీనియర్ డీలర్ కుమారస్వామి, నందకిషోర్, వీరేశం, రాయపోల్ నర్సింలు, డివిజన్ సలహాదారులు భాగ్యలక్ష్మి సుజాత, రజిని, తిరుమలమ్మ,గుజ్జ వెంకటేశం జాలిగామ మురళి, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన ఎస్వీ కళాశాల విద్యార్థులకు సత్కారం

నవతెలంగాణ-సంగారెడ్డి



ఇటీవల విడుదలైన ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో విజయ దుంధుభి మోగించిన స్థానిక సంగారెడ్డి పట్టణంలోని ఎస్వీ జూనియర్ కాలేజ్ విద్యార్థులను కాలేజీ యాజమాన్యం మొమెంటోలతో, విద్యార్థుల తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి డీఎస్పీ రవీంద్రా రెడ్డి, విశిష్ట అతిథిగా రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు కూన వేణు, ఎస్వీ సొసైటీ చైర్మెన్ అరుణకుమార్ రాజా, సెక్రెటరీ శ్రీ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొని విద్యార్థులను అభినందించారు. అనంతరం యస్. వి. జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి మాట్లాడు తూ... విద్యార్థుల నిరంతర కృషి, పట్టుదల, అధ్యాపకులు, విద్యార్థి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఘన విజయం సాధ్యమైం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ జూనియర్ కాలేజ్ యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కోహిర్



మండలంలోని గోటిగార్‌పల్లి సర్పంచ్ శికారి తుక్కప్ప కుమారుడి వివాహ వేడుకలో ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, సీడీసీ చైర్మెన్ ఉమాకంత్ పాటిల్, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియుద్దీన్, నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఇజ్రాయేల్ బాబీ, ముర్తుజ, సల్మాన్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నేటి ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సంగారెడ్డి

కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలని, అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని, అన్యువల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని, హెల్త్ కార్డ్స్ జారీ చేయాలని, అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద నేడు(సోమవారం) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు ఆవారం పిలుపునిచ్చారు. సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద జరగబోయే ధర్నాకు జిల్లాలోని అన్ని కేజీబీవీ, యుఆర్ఎస్‌లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డిజిల్లా అధ్యక్షులు కే. అశోక్, ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్, ఎం. సువర్ణ, కోశాధికారి పి. శ్రీనివాసరావులు కోరారు.



విద్యార్థుడిని సన్మానించిన ఢిల్లీ వసంత్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని షాహీన్ జూనియర్ కళాశాలకు చెందిన ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థి రఫీ ఉల్లాఖాన్ 470కి గాను 463 మార్కులు సాధించాడు. కాగా ఆ విద్యార్థుడిని ఢిల్లీ వసంత్ తన కార్యాలయంలో ఆదివారం సన్మానించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతమైన జహీరాబాద్ నుంచి కార్పొరేట్‌కు ధీటుగా విద్యార్థులు మార్కులు సాధించడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా కళాశాల యజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.



పేదింటి పెండ్లికి నీలం మధు సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టాయిపల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన చింతకాయల సుజాత, రాజు దంపతుల కూతురు ఇందు వివాహానికి ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. పటాన్‌చెరు ఎన్ఎంఆర్ యువ సేన సభ్యులు గడ్డపోతారం శ్రీనివాస్, కిష్టాయపల్లి ఎన్ఎమ్ఆర్ యువసేన ప్రతినిధులు, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మన్నె సత్యనారాయణ బృందం ద్వారా వివాహ విషయాన్ని తెలుసుకుని.. వెంటనే సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చెరువు గారి కృష్ణ, రాజు, నవీన్, రవి, ఎల్లయ్య, గ్రామస్తులు, ఎన్ఎంఆర్ యువసేన ప్రతినిధులు పాల్గొన్నారు.

కులవృత్తిదారుల జాబితాలో కల్లుగీతను చేర్చాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

కులవృత్తిదారుల జాబితాలో కల్లుగీత వృత్తిదారులను చేర్చాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేతివృత్తులు, కులవృత్తుల వారికి చేయూతనిచ్చి.. వారి అభి వృద్ధికి కృషి చేస్తామని ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు ప్రకటించడం అభినందనీయమన్నారు. కాగా ఆ కులవృత్తిదారుల జాబితాలో కల్లుగీత వృత్తిదారులను చేర్చకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్లో నిధులు కేటాయించినప్పటికీ.. కార్పొరేషన్‌కు మాత్రం ఇవ్వడం లేదన్నారు. దీంతో కల్లుగీత వృత్తిదారులకు, కార్మికులకు ఎలాంటి రుణాలు మంజూరు చేయలేదన్నారు. గౌడ ఆత్మ గౌరవ సభలో కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే అందరికీ వాహనాలు ఇవ్వాలని.. కులవృత్తుల జాబితాలో కల్లుగీత కార్మికులను చేర్పించాలని రాష్ట్ర మంత్రి కేటీఆర్ అన్నట్టు తెలిపారు. అందరికీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

నవతెలంగాణ-జోగిపేట

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దని మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మెన్, గూడెం మల్లయ్య, కమిషనర్ తిరుపతి, వార్డు కౌన్సిలర్ పిట్ల భాగ్యలక్ష్మి లక్ష్మణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్ కుమార్‌లు పరిశీలించారు. సానిటేషన్ డ్రైవ్‌లో మురికి కాలువల శుభ్రంచేయించడం, రోడ్లు శుభ్రం చేయించడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వార్డులన్నీ పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఈ కార్యక్రమం పురపాలక సంఘంలో అన్ని వార్డులలోనూ నిర్వహిస్తామన్నారు. అనంతరం మేకల సంతను ఆకస్మికంగా పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. వచ్చే ఆదివారం నుంచి పశువుల సంతానం కూడా ప్రారంభించాలని చైర్మన్ మల్లయ్య కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ లక్ష్మి నారాయణ, వార్డు నాయకులు సంతోష్ యాదవ్, నాగరాజ్, లక్ష్మణ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

సొంత నిధులతో ఆలయ నిర్మాణం

- పీఎస్ఆర్ యువసేన అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి దాతృత్వం



నవతెలంగాణ-నారాయణఖేడ్

మనూర్ మండలంలోని పుల్‌కుర్తి గ్రామానికి చెందిన పీఎస్ఆర్ యువసేన అధ్యక్షులు పోతుల మైపాల్‌రెడ్డి తనసొంత నిధులతో ఊరడమ్మా ఆలయ నిర్మాణం చేశారు. దీంతో ఆయన చేసిన కృషిని గ్రామస్తులు, పరిసర ప్రాంతానికి చెందిన పలువురు అభినందించారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. సమాజాన్ని సన్మార్గంలో నడపడానికి ఆలయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఆధ్యాత్మికతతో, మనసు బుద్ధి, ప్రశాంతంగా ఉంటే సమాజంలో యువకులు చెడు మార్గంలో ప్రయాణించరన్నారు. ధార్మిక కార్యక్రమాలతో మాన వజన్మ ఉన్నత స్థానానికి చేరుకుంటుందన్నారు. ఆయన అమ్మమ్మ మాజీ సర్పంచ్ పేరుమీద చలివేంద్రాల ఏర్పాటు, అక్కడక్కడ చెడిపోయిన రోడ్లకు మరమ్మతులు చేయించడం, తనసొంత నిధులతో ప్రలజను ఆదుకోవడం లాంటి సేవా కార్యక్రమాలను మహిపాల్‌రెడ్డి విరివిగా చేస్తున్నారు. అణగారిన వర్గాలకు ఆర్థికంగా సహాయ సహకారాలు చేయడం, యువత, గ్రామ పెద్దలతో సేవా భావంతో మెలగడంతో వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ తమ పార్టీలో చేర్చుకొని పార్టీ బలోపేతం చేసుకోవడానికి విశ్వ ప్రయత్నం చేసినా.. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సమాజ సేవ కోసం ఆయన చేస్తున్న కృషి అందరికీ ఆదర్శనీయం.

సర్వేనెంబర్ 261 భూ సమస్య

పరిష్కారమయ్యేనా?

- ఏండ్లుగా పొజిషన్‌లో ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌కు ఎక్కని రైతుల పేర్లు
- రైతుబంధు కూడా రావట్లేదని అన్నదాతల ఆవేదన
- వారం రోజుల్లో పరిష్కారిస్తామని 5నెలల కిందట హామీ ఇచ్చిన అదనపు కలెక్టర్
- పొంతనలేని సమాధానాలతో కాలయాపన చేస్తున్న తహసీల్దార్

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలోని సర్వే నెంబర్ 261లో 588 ఎకరాల భూమి ఉన్నది. ఇందులో 273 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా, 315 ఎకరాలు పట్టా భూమి. అయితే 273 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొంత మేర గ్రామానికి చెందిన 117 మంది రైతు లు కొన్నేండ్లుగా పొజిషన్‌లో ఉండి సాగు చేసుకుం టున్నారు. అయితే వారి పేర్లు మాత్రం ఆన్‌లైన్‌కు ఎక్కలేదు. దీంతో సమస్యను పరిష్కరించి.. పట్టా సర్టిఫికేట్లు ఇవ్వాలని కొన్నేండ్లుగా రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అయితే వారం రోజుల్లో భూ సమస్యను పరిష్కరిస్తామని అదనపు కలెక్టర్ వీరారెడ్డి రైతుల సమావేశంలో 5 నెలల క్రితం హామీ ఇచ్చినప్పటికీ.. ఎక్కడేసిన గొంగళి అక్కడే ఉన్నది. ఇదే విషయమై తహసీల్దార్ సుజాతను ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలతో కాలయాపన చేస్తున్నదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

> 117 మంది రైతులు ఏండ్లుగా ఆ భూమిని సాగు చేసుకుంటున్నారు. నేటికీ పొజిషన్‌లో వారే ఉన్నారు. అయినప్పటికీ వారి పేర్లు ఆన్‌లైన్‌కు ఎక్కలేదు. దీంతో రైతుబంధు డబ్బులు కూడా రావట్లేదు. పొజిషన్‌లో ఉన్న భూమికి పట్టాలివ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నా.. సమస్య మాత్రం పరిష్కారం కావట్లేదు. సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని అదనపు కలెక్టర్ ఐదు నెలల క్రితం హామీ ఇచ్చినా.. నేటికీ ఆ రైతులకు న్యాయం జరగలేదు. భూమితోనే ఉపాధి పొందుతున్న తమకు పట్టాలిచ్చి న్యాయం చేయాలని ఆ రైతులు కోరుతున్నారు.

జిల్లా ఉన్నతాధికారులు, రెవెన్యూ ఉన్నతాధికారులు పలుమార్లు భూములను సందర్శించినప్పటికీ సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని వాపోతున్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కూడా సమస్య పరిష్కార దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని గతంలో పలుమార్లు రైతులకు హామీ ఇచ్చినప్పటికీ.. అమలుకు మాత్రం నోచుకోలేదు. రైతులకు వారి భూమిని వారికి చూపించడంలో అంతర్యం ఏంటని పలువురు మండిపడుతున్నారు. రియల్ ఎస్టేట్ బడా బాబుల, అధికార పార్టీ నాయకుల కనుసైగల్లో రెవెన్యూ యంత్రాంగం పనిచేస్తున్నదని.. రియల్ ఎస్టేట్ వెంచర్ యాజమాన్యాలు, వ్యాపారవేత్తలు వారు కబ్జా చేసిన భూములకు ముడుపులు చెల్లించి సమస్య పరిష్కారం కాకుండా చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ భూరెవెన్యూ సమస్య ను పరిష్కరించడానికి ప్రత్యేక ప్రణాళికను ప్రకటించి.. సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని కోరుతున్నారు.



గతంలో రైతులతో సమావేశంలో అదనపు కలెక్టర్..

రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు



మా భూముల పట్ల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని.. మాసమస్యను పరిష్కరించి న్యాయం చేయాలి.

- బ్యాగరి పెద్ద నరసింహ, రైతు

వెంటనే సర్వేచేసి.. మాకు న్యాయం చేయాలి



గ్రామంలో ఉన్న పట్టేదారులు ఎంజాయ్మెంట్ సర్వేను నిరాకరించినా.. రైతులు మాత్రం రెవెన్యూ అధికారులకు పూర్తిగా సహకరించారు. అయినప్పటికీ రెవెన్యూ అధికారులు సర్వే పూర్తి చేయకుండా మాకు అన్యాయం చేశారు. వెంటనే సం బంధిత అధికారులు సర్వే పనులు పూర్తిచేసి న్యాయం చేయాలి.

- దర్గా బిక్షపతి, రైతు

సర్వే పూర్తైంది.. త్వరలోనే పట్టాలందిస్తాం



261 సర్వేనెంబర్‌లోని ప్రభుత్వ భూమిలో సర్వే పూర్తి చేశాం. త్వరలోనే అర్హులైన రైతులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో పట్టా పాస్ పుస్తకాలను అందజేస్తాం. సర్వే చేయడానికి రైతులు పూర్తిగా సహకరించకపోవడంతోనే జాప్యం జరిగింది. పూర్తిస్థాయిలో రైతులకు న్యాయం జరిగే విధంగా త్వరలో పాస్ పుస్తకాలను అందజేస్తాం.

-సుజాత, తహసీల్దార్



అర్ధరాత్రి నాలుగు బైక్‌లు, ఓ ఇన్నోవా దగ్ధం

నవతెలంగాణ-రామచంద్రాపురం

భారతీనగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తి కాలనీవాసులకు చెందిన నాలుగు ద్విచక్ర వాహనాలు, ఒక ఇన్నోవాను దగ్ధం చేశాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి, బాధితులను పరామర్శించారు. ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని బాధితులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించిన పట్నం మాణిక్యం

నవతెలంగాణ -సదాశివపేట

సదాశివపేట పట్టణం పొట్టిపల్లి గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి మరియు శ్రీ బీరప్ప జాతర మహోత్సవా కార్యక్రమానికి పట్నం మాణిక్యం హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. కాగా ఆయనుకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఆయనతో పాటు ఐసి మోహన్, గంగా నర్సరీ ఎండి,శ్రీధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, ప్రేమానందం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, గ్రామస్తులు తదితరులున్నారు.

క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రామచంద్రాపురంలో ఘనంగా ముగిసిన జీఎంఆర్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీ

నవతెలంగాణ-రామచంద్రాపురం



క్రీడలు దినచర్యలో భాగం కావాలని, క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాసనగర్ కాలనీలో జీవిఆర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జీఎంఆర్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జీవిఆర్ యువసేన ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేయడంతో పాటు, క్రీడాకారుల ఉన్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రథమ విజేతగా నిలిచిన జీఎంఆర్ టీం కు 50 వేల రూపాయలు రన్నరప్‌గా నిలిచిన వారికి 30 వేల రూపాయల నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, సీనియర్ నాయకులు ఇలేష్, కృష్ణ కాంత్, విశాల్, లోకేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివిధ శుభకార్యాల్లో పాల్గొన్న ఎర్రోళ్ల శ్రీనివాస్, తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ నియోజకవర్గంలో ఆదివారం జరిగిన వివిధ శుభకార్యాల్లో మౌలిక సదుపాయాల సంస్థ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. జహీరాబాద్ పట్టణంలోని ఇంద్రప్రస్థ వెంచర్‌లో జరిగిన బ్రాహ్మణ సంఘం నాయకులు రాజకుమార్ దేశ్‌పాండే కూతురు ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో, ఎస్వి ఫంక్షన్‌హాల్‌లో మెటల్ కుంట గ్రామానికి చెందిన సివిల్ సప్లై డీలర్ల సంఘం అధ్యక్షులు పాండురంగారెడ్డి కుమార్తె వివాహ వేడుకలో, మామిడ్గి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలో, గృహప్రవేశ వేడుకల్లో వారు పాల్గొన్నారు. వారితోపాటు మొగుడంపల్లి జెడ్పీటీసీ విజయ్ మోహన్‌రెడ్డి, నేలకల్ ఎంపీపీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ గౌసోద్దిన్, బిజీ సందీప్, ఎంపీపీ తనయుడు రత్నం, ఎంపీటీసీ దేషెటీ పాటిల్, మాజీ జెడ్పిటిసి చంద్రప్ప, పాండు రంగ రావు పాటిల్, రఫీ యోది న్, సయీద్, హనీఫ్, వీరారెడ్డి, మల్లారెడ్డి, సర్పంచ్‌లు శ్రీకాంత్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, అశోక్ పాటిల్, పిఎసిఎస్ డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

అందూర్ మల్లికార్జునుడికి ఎమ్మెల్యే పూజలు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని అందూరులో ఆదివారం స్థానికంగా గల మల్లికార్జున స్వామి ఆలయంలో పటాన్చెరు నియోజకవర్గం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్ బృందంతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మల్లికార్జున స్వామి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి పల్లె, పట్టణం, వీధి అనే తేడాలేకుండా అభివృద్ధి పనులు జరుగుతుండడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో యావత్ తెలంగాణ రాష్ట్రం మొత్తం నేడు వేగంగా అభివృద్ధి పథంలో ప్రయాణిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి వెంట సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, స్థానిక సర్పంచ్ ఖదీర్, ఊట్ల సర్పంచ్ ఆంజనేయులు, సోలక్ పల్లి ఎంపీటీసీ స్వాతి ప్రభాకర్ రెడ్డి, మంగపేట సర్పంచ్ ప్రశాంతి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి





నవతెలంగాణ-జహీరాబాద్

రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని టీపీసీసీ నాయకులు వై.నరోత్తం పిలుపుని చ్చారు. భారత మాజీ ప్రధానమంత్రి దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆదివారం పార్టీ నాయకులతో కలిసి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నరోత్తం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. విజన్ 2020తో భారత దేశంలో సాంకేతికత, కంప్యూటరీకరణ, టెలికాం రంగ అభివృద్ధికి పునాదులు వేసిన సారథి రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి, మండల కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, బి.మోహన్ రెడ్డి, హసన్ పర్వాన, చెంగల్ జైపాల్, సునీల్ కుమార్ టీం నరోత్తం అన్న అధ్యక్షులు, షాహిద్ తదితరులు ఉన్నారు.

ఝరాసంగం : భారతదేశ ఆరో ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెంటయ్య,



టౌన్ అధ్యక్షులు సంగన్న, నాయకులు నాగేష్ మృతి అన్సర్ మున్నాభాయ్ భాస్కర్ రెడ్డి, బిచ్చప్ప, తుకారాం, నర్సింలు, అనిల్, గోపాల్ రెడ్డి, ముస్తఫా, సుధాకర్, కరీముద్దీన్, కుర్షిత్ పటేల్, దత్తు, నవాజ్‌రెడ్డి, బొక్క పాషా, ఖదీర్ పాల్గొన్నారు.

జోగిపేట : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అందోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్‌లు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, శంకర్, హరికృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్, మాజీ ఎంపిటిసి వెంకటేశం, నాయకులు ప్రవీణ్, మధు, మాణిక్యం, అనిల్, మురళి, ఆనంద్ పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న తన్వీర్

నవతెలంగాణ-కోహిర్



మండలంలోని గొడిగర్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూమన్నగారి తమ్ముడి కుమారుని వివాహ వేడుకలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజీ కౌన్సిలర్లు జాంగిర్, మొతిరం, అబ్దుల్లా, నాయకులు అక్రమ్, దీప్తి, సర్పంచ్ వాసు, బిజీ సందీప్, గోవర్ధన్ రెడ్డి, నవీద్, బాలారెడ్డి, బల్వంత్ రెడ్డి, శీను, సికిందర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ పోరాటంతోనే ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులకు పరీక్షలు రాసే అవకాశం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్‌లోని ఆక్స్‌ఫర్డ్ స్కూలు యాజమాన్యం నిర్లక్ష్యంతో 8 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయకుండా నష్టపోగా.. ఆ విద్యార్థులకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు అవకాశం కల్పించాలని ఎస్ఎఫ్ఐ దశల వారీగా పోరాటం నిర్వహించింది. ఈ పోరాటం ఫలితంగా ఎనిమిది మంది విద్యార్థులకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రాయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించడంతో.. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం జహీరాబాద్ ఎస్ఎఫ్ఐ కార్యాలయం వద్ద విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు స్వీట్లు తినిపించుకుంటూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. జహీరాబాద్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్ యజమాన్యం నిర్లక్ష్యం వల్ల 8 మంది పదో తరగతి విద్యార్థులు రెగ్యులర్ పరీక్షలు రాయకుండా నష్టపోయారు. దీంతో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులను తీసుకెళ్లి డిఇఓ ఆఫీస్ ఎదుట ధర్నా చేసి వినతిపత్రం అందించారు. అయినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో రెండుసార్లు విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రరెడ్డికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థులను హైదరాబాద్ తీసుకెళ్లి పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి.. దేవసేనను కలిశారు. అలాగే జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డిని, ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని కూడా కలిసి సమస్యను వివరించామన్నారు. దీంతో అధికారులు, మంత్రులు స్పందించి విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు రాసే విధంగా అవకాశం కల్పించారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఆలోచించి ప్రభుత్వం స్పందించినందుకు హర్షం వ్యక్తం చేసున్నట్టు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహిపాల్, డివిజన్ ఉపాధ్యక్షులు దుర్గ ప్రసాద్, నాయకులు హరీష్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జంగంపేటంటే ఎమ్మెల్యే జీఎంఆర్ వెంటే..

- ఎన్ఎమ్ఆర్ యువసేనలో సర్పంచ్ వెంకటయ్య చేరుతున్నాడన్న ప్రచారం అవాస్తవం

నవతెలంగాణ-జిన్నారం




'జంగంపేటంటే ఎమ్మెల్యే జీఎంఆర్ వెంటే' ఉంటామని జగంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు ఆదివారం ప్రకటించారు. ఈ మేరకు గ్రామపంచాయతీ ప్రాంగణంలో సర్పంచ్ వెంకటయ్య, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, జిన్నారం మాజీ ఉపసర్పంచ్ శంకరప్ప, జంగంపేట గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు, స్థానికులు గ్రామస్తులు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సోషల్ మీడియాలో జంగంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ జోగు వెంకటయ్య ఎన్ఎమ్ఆర్ యువసేనలో చేరుతున్నట్టు తప్పుడు ప్రచారం జరుగుతోందని.. ఆ ప్రచారాన్ని పాలకవర్గం తీవ్రంగా ఖండించింది. జోగు వెంకటయ్య ఎన్ఎంఆర్ యువసేనలో చేరినట్లయితే మీడియా సమావేశాన్ని జంగంపేటలోనే నిర్వహించాల్సి ఉండేది.. కానీ పక్క గ్రామమైన కొడకంచికి పిలిచి అక్కడ మీడియా సమావేశం ఏర్పాటు చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు చేయడం సరికాదని ఎన్ఎమ్ఆర్ యువసేనను హెచ్చరించారు. గ్రామంలో పోచమ్మ గుడి విషయమై అనుకుంటే తాను ఎన్ ఎంఆర్‌లో చేరినట్టు ప్రచారాలు సృష్టించడం సరి కాదంటూ ఈ సందర్భంగా సర్పంచ్ జోగు వెంకటయ్య ఎన్ఎంఆర్ సేన తీరును తప్పు పట్టారు. పటాన్చెరువు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. జంగంపేట ప్రజలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెంటే ఉంటామని ముకుమ్మడిగా ప్రకటించారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు శంకరప్ప, నర్సింలు, మల్లారెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు గంగారెడ్డి, కార్యకర్తలు గుండ రాంబాబు, జోగు మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సభ్యత్వ బీమా చెక్కులు అందజేత

నవతెలంగాణ-కొల్చారం



బీఆర్ఎస్‌లో సభ్యత్వం తీసుకున్న ప్రతీ కార్యకర్తకు ప్రమాద బీమా పథకం అండగా నిలుస్తున్నదని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. అప్పాజీపల్లి గ్రామానికి చెందిన కన్నెబోయిన శేఖులు, చింతల చంద్రశేఖర్‌లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.. వారికి బీఆర్ఎస్ సభ్యత్వ బీమా ఉండడంతో గ్రామ సర్పంచ్ చలం ఝాన్సీ లక్ష్మీ యాదగిరి చొరవతో ఎమ్మెల్యే మదన్ రెడ్డి ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల చొప్పున ప్రమాద బీమా చెక్కులను మంజూరు చేయించారు. అయితే మంజూరైన చెక్కులను ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ నాయుడు యాదగిరి తోకలిసి మృతుల కుటుంబాలకు అందజేశారు.



నవతెలంగాణ

మెదక్

సోమవారం 22 మే 2023

ఎంపీ చేతుల మీదుగా జనుము, జీలుగా పంపిణీ



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోనీ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ద్వారా ఆదివారం మెదక్ పార్లమెంట్ సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు పచ్చిరొట్ట ఎరువులైన పెద్ద జనుములు, జీలుగలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. పచ్చి రొట్టల ఎరువులు రైతులకు 65 శాతం సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుందనీ, రైతులు తమ వాటాగా కేవలం 35 శాతం డబ్బులు చెల్లించి పచ్చి రొట్ట విత్తనాలు తీసుకోవచ్చన్నారు. ఈ విత్తనాలు పొలంలో చల్లిన తర్వాత 30 నుండి 35 రోజులలో నిండుగా పూతదశకు వచ్చినప్పుడు కలియదున్నాలన్నారు. ఈ విధంగా చేయడం వలన భూమి సారవంతం పెరుగుతుందని, చౌడును అరికట్టవచ్చనీ, భూమిలో వేసిన పంటలతో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి, ఎంపీపీ చిందం సబిత, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ యెన్నం లింగారెడ్డి,మండల వ్యవసాయ అధికారి యాదగిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రామలింగేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలోని ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం హోమం కార్యక్రమాన్ని వేద పండితులు నారాయణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీ పిసిసి ఉపాధ్యక్షులు మెదక్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గాలి అనిల్ కుమార్ హాజరై.. స్థానిక సర్పంచ్ శంకర్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. ఆలయాలు మనశ్శాంతికి నిలయాలన్నారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అంతకుముందు పూజారి నారాయణ శర్మ పూర్ణకుంభంతో ఎగిరేగి స్వాగతం పలికారు. అనంతరం హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుభిక్షంగా ఉండి సుఖశాంతులతో తులతూగాలని రామలింగేశ్వర స్వామిని కోరుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ ప్రజలు, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ప్రత్యేకాధికారి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట, నందిగామ గ్రామాల్లో గల కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి సాయిబాబా ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని.. ధాన్యం తూకం వేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని కొనుగోలు నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ ప్రభాకర్, ఆర్ఐ గంగాధర్ గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గ్రామదేవతలకు బోనాలు

నవతెలంగాణ-పాపన్నపేట



మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ఆదివారం ఎంతో వైభవంగా గ్రామ దేవతలకు బోనాల ఊరేగింపు కొనసాగింది. గ్రామంలోని మహిళలు పెద్దసంఖ్యలో బోనాలను డీజే, డప్పు చప్పట్ల మధ్యలో గ్రామ వీధుల నుంచి ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామదేవతలకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సోదరుడి ఎంగేజ్మెంట్‌లో పాల్గొన్న ఢిల్లీ వసంత్



నవతెలంగాణ-జహీరాబాద్

పట్టణంలోని సిద్ధి ఇంటర్ నేషనల్ హోటల్లో ఆదివారం దిగ్వాల్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ అశోక్ సోదరుడి ఎంగేజ్మెంట్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఢిల్లీ వసంత్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

బీరు సీసాతో దాడి చేసి యువకుడి హతం

నవతెలంగాణ-కోహీర్



మద్యం సేవిస్తుండగా.. పాత కక్షలు గుర్తుకొచ్చి కోపంలో ఓ యువకుడిని బీర్ సీసాలతో దాడి చేసి హతమార్చారు. ఈ ఘటన కోహీర్ మండలంలోని మచిరెడ్డిపల్లిలో ఆదివా రం జరిగింది. పోలీసులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంత మంది స్నేహితులు కలిసి మచిరెడ్డిపల్లి గ్రామంలో మద్యం సేవిస్తున్నారు. అయితే ఏడాది క్రితం మచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈసమోద్దీన్‌కు, జహీరాబాద్ పట్టణ పరిధిలోని ఆర్యనగర్‌కి చెందిన కటికె శ్రీకాంత్(22) మధ్య ఒక గొడవ జరిగింది. దానిని మనసులో పెట్టుకున్న ఈసమోద్దీన్ తన మరో స్నేహితుడైన శాంతినగర్‌కు చెందిన మొహమ్మద్ అమీర్‌తో కలిసి బీర్ సీసాతో కటికె శ్రీకాంత్ పై దాడి చేసి హతమార్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని.. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

కబ్జాలకు గురవుతున్న చెరువులు, కుంటలు, నాళాలు

- సీతారామపురం కాలనీ ప్రహరీ గోడ తొలగించాలి
- అధికారుల లోపమా లేక పెద్దల ఒత్తిడా?


పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పారిశ్రామిక వాడలోని పలు కాలనీలలో చెరువులు, కుంటలు, నాలలు కబ్జాలకు గురవుతూ అన్యాక్రాంతం అవుతున్నాయని పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు డివిజన్ పరిధిలో కాలనీలు, చెరువులు, కుంటలు అని తేడా లేకుండా భూబకాసురులు దర్జాగా కబ్జాలకు తెగబడుతున్నారని ఆరోపించారు. సీతారామపురం కాలనీలో నిర్మించిన అక్రమ ప్రహరీ గోడను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రెయిన్ బో, సింఫోని, నందన్ రతన్, ఇంకోర్ వంటి పలు కాలనీలు నీట మునుగుతున్నాయన్నారు. ముఖ్యంగా పట్టణంలోని 67 ఎకరాలలో గల సీతారామపురం కాలనీ అక్రమ లేఅవుట్ అని అన్నారు. కాలనీ చుట్టూ నాలా ఉన్నదని దాని చుట్టూ అక్రమ ప్రహరి గోడ నిర్మించారన్నారు. అలాంటి పర్మినెంట్ ప్రహరీ గోడ తొలగించడం వల్ల 3-4 ఎకరాల స్థలం కాలనీవాసులకు చెందుతుందని, దాని ద్వారా పార్కులు, వాకింగ్ ట్రాక్ వసతులు కల్పించాలని తాము పోరాటం చేస్తున్నట్లు చెప్పారు. గతంలో కబ్జాలపై జీహెచ్ఎంసి సి.సి.పి దేవేందర్ రెడ్డి, జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్లకు ఫిర్యాదు చేయగా అధికారుల బృందం వచ్చి కబ్జాలకు గురైనట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. గత నాలుగు రోజులు క్రితం జీహెచ్ఎంసి ఇరిగేషన్ శాఖ ఎస్.ఈ ఆనంద్, పట్టణం లోని సీతారా మపురం కాలనీలో బఫర్ జోన్‌లో పర్మినెంట్ ప్రహరీ గోడను తొలగించాలని ఆదేశించగా.. మరుసటి రోజు డీఈ నళిని, ఏసీపి స్వామి నాయక్, జెసిబి యంత్రాలతో ప్రహరీ గోడను తొలగించేందుకు వెళ్లిన అధికారులపై కొంతమంది పెద్దలు ఒత్తిడి తేవడంతో నిలిపి వేశారన్నారు. ఇప్పటికైనా అధికారులు ఒత్తిళ్లకు తలొగ్గకుండ అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని కౌన్సిల్లో సైతం మాట్లాడడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రహరీ గోడను తొలగించాలని.. తొలగించే వరకు ప్రజల పక్షాన తన పోరాటం ఆగదన్నారు.

పెండ్లికి పుస్తెమెట్టల సాయం



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని శివనగర్ గ్రామానికి చెందిన గుడిగె శ్రీశైలం కూతురి వివాహానికి పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆదివారం పుస్తెమెట్టెలు సాయంగా అందజేశారు. గ్రామాధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్ నిరుడి నర్సింలు, మహేష్ గౌడ్, రాము, రమేశ్, వడ్ల పాండు, సాయి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు..

- చివరి గింజ వరకూ కొంటాం.. రైతులు ఆందోళన చెందొద్దు..
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్‌రూరల్

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి అలస్యానికి తావులేకుండా వేగవంతంగా కొనుగోలు చేస్తున్నామని.. అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మిల్లర్లు కూడా వచ్చిన ధాన్యాన్ని త్వరతరగా దించుకుని లారీలను వెంటనే పంపిస్తే తిరిగి ధాన్యం లోడ్ చేసి పంపడానికి వీలుంటుందన్నారు. ఆదివారం శివ్వంపేట మండలం కేంద్రంలోని శ్రీ వెంకటరమణ రైస్ మిల్లును, పాక్స్ కేంద్రాన్ని, గోమారంలో నటరాజ్ రైస్ మిల్లును, చిన్నగొట్టిముక్కలలో ఐకెపి కేంద్రాన్ని, నర్సాపూర్‌లో శివ సాయి రైస్ మిల్లును, మూతపడి ప్రస్తుతం గోదాములుగా ఉపయోగిస్తున్న జయకృష్ణ అల్యూమినియం ఫ్యాక్టరీని, మోహన్ అగర్వాల్ షుగర్ ఫ్యాక్టరీలలో భద్రపరుస్తున్న ధాన్యాన్ని జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్‌తో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తామని.. ఎటువంటి ఆందోళన చెందొద్దని, సంయమనం పాటించాలరన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల మేరకు తేమ, తాళ్లు లేకుండా నాణ్యమైన ధాన్యం కేంద్రా లకు తేవాలని కోరారు. గన్ని సంచుల కొరత లేదని, లారీల ను ఎప్పటి కప్పుడు మానిటరింగ్ చేస్తున్నామన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే సంబంధిత తహశీల్దార్, రవాణ అధికారి, పోలీస్, సమిష్టి సహకారంతో వాహనాలు ఏర్పాటు చేయుటకు ఆదేశించామన్నారు. కొనుగోలు కేంద్రాలలో గాని, వే బ్రిడ్జ్ కాంటాలలో గాని తూకంలో ఎటువంటి తేడాలు గమనించిన కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ మొబైల్ నెంబర్ 9885915768 లేదా 08452-223360 కు ఫోన్ చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ధాన్యం వచ్చిన వెంటనే తూకం వేసి ట్యాగింగ్ చేసిన మిల్లులకు వెంటనే తరలించాలని, టాబ్ ఎంట్రీ త్వరితగతిన చేసి రైతుల ఖాతాలో డబ్బులు పడేలాచూడాలని కేంద్రం నిర్వహకులకు సూచించారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పక్షం రోజుల్లో ధాన్యం సేకరణ ప్రక్రియ ముగించాలని జిల్లా యంత్రాంగాన్ని పూర్తిగా అప్రమత్తం చేశామన్నారు. ఆదివారం కూడా జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయని, ఇప్పటి వరకు లక్షన్నర మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. మిల్లర్లు కూడా సీరియల్ ప్రకారం లారీలో వచ్చిన ధాన్యంతో పాటు ట్రాక్టర్, డిసిఎం వంటి వాహనాలా వచ్చే ధాన్యాన్ని కూడా 24 గంటలలో అన్ లోడింగ్ చేసుకోవాలని, తద్వారా కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతమవుతుందన్నారు. ధాన్యంలో కోత విధించకుండా ట్రక్ షీట్ జారీచేయాలని మిల్లర్లకు స్పష్టం చేశారు. భారత ఆహార సంస్థకు పెండింగు ఉన్న కస్టమ్ మిల్లింగ్ రైస్ ను ఈ నెలాఖరు వరకు అందించుకు గడవు ఉన్నందున, రైస్ మిల్లర్లు రోజు వారి లక్ష్యం మేరకు సనత్ నగర్ లోని ఎఫ్‌సికి. ధాన్యం తరలించాలన్నారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేకాధికారి నర్సయ్య, తహసీల్దార్లు శ్రీనివాస చారి, ఆంజనేయులు శివ్వంపేట ఎంపిపి హరికృష్ణ, నర్సాపూర్, శివ్వంపేట పాక్స్ చైర్మన్లు రాజు యాదవ్, తదితరులు ఉన్నారు.



మల్కాపూర్‌లో 360వ వారం స్వచ్ఛబారత్

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామ స్వచ్ఛతే లక్ష్యంగా మేకిన్ మల్కాపూర్ యూత్ చేపట్టిన స్వచ్ఛభారత్ ఆదివారం నాటికి 360వ వారానికి చేరుకుంది. అప్పటి జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రోస్ యువతలో స్వచ్ఛభారత్‌పై అవగాహన తీసుకువచ్చి.. గ్రామంలో ప్రభుత్వ పథకాలను యువత ఆధ్వర్యంలో చేపట్టి మండలంలోనే ఆదర్శ గ్రామంగా మల్కాపూర్ నిలిచింది. అదే స్ఫూర్తితో యువత నేటికి స్వచ్ఛభారత్ కార్యక్రమాలను చేపడుతూ.. మండలంలోనే కాకుండా జిల్లాలోనే ఆదర్శంగా నిలిచింది. 360వ వారం స్వచ్ఛబారత్‌లో భాగంగా గ్రామ ఆరో వారులోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో చీపుర్లతో ఊడ్చి శుభ్రం చేశారు. అలాగే వేసవి కాలం కావడంతో మొక్కల సంరక్షణ కోసం మొక్కల వద్ద పాదులను సరిచేసి నీటిని పోశారు. గ్రామంలో ఇప్పటి వరకు 360 వారాలుగా స్వచ్ఛబారత్ కార్యక్రమాలను చేపట్టారని ఉపసర్పంచ్ అంజనేయులుగౌడ్, నాయకులు మన్నె నవీన్‌లు తెలిపారు. ఈ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ సత్యం, పాలకవర్గ సభ్యులు, మేకిన్ మల్కాపూర్ యువత, మహిళలు పాల్గొన్నారు.

కార్యకర్తలందరూ కలిసికట్టుగా పని చేయాలి



- దుబ్బాకలో భారీ మెజార్టీతో జయకేతనం ఎగురవేయాలి
- కార్యకర్తల సమాశంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్సింగి

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలందరూ కలిసి కట్టుగా పనిచేయాలని, దుబ్బాక నియోజకవర్గంలో భారీ మెజారిటీతో జయ కేతనం ఎగుర వేయాలని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నార్సింగి మండల కేంద్రంలోని చంద్రారెడ్డి గార్డెన్స్‌లో ఎంపీ అధ్యక్షతన మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుజాత, జెడ్పీటసీ కృష్ణారెడ్డితో కలిసి ఎంపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, ప్రభుత్వం చేస్తున్న అభివృధి పనులను, రైతుబంధు, రైతుబీమా, పెన్షన్ లాంటి ప్రతీ పథ కాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతీ ఇంటికి ఏదో విధం గా ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని.. కాబట్టి ప్రజలకు వివరించి పార్టీని గెలిపించే బాధ్యత ప్రతీ ఒక్క కార్యకర్త పై ఉందన్నారు. అభివృధిలో దేశంలోనే తెలంగాణ తొలిస్థానంలో ఉన్నదన్నారు. పార్టీ కి కార్యకర్తలే బలమని, కార్యకర్తలు ఒక కుటుంబం లాగా కలిసి కట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యకర్తలకు ఏమైన సమస్యలుంటే పరిష్కరిస్తామని హామీ నిచ్చారు. ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ సుజాత, నార్సింగి సర్పంచ్ అశోక్ గుప్తా, పిఎసిఎస్ చేర్మన్ శంకర్ గౌడ్, రైతు బంధు అధ్యక్షు డు లింగారెడ్డి, ఎంపీటీసీ 1 మైలారం సత్యనారాయణ, ఎంపీటీసీ 2 ఆకుల సుజాత, మండల అధ్యక్షుడు బాబు, పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు మనోహర్‌రెడ్డి, వెంకట నరసింహారెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు సీడీపీ నుంచి రూ.10 లక్షలు మంజూరు

- బుడగజంగాల కమ్యూనిటీహాల్‌కి రూ.5లక్షలు, మహాత్మాగాంధీ కమ్యూనిటీ హాల్‌కి రూ.5.00 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-హవేలీఘనాపూర్

మెదక్ పట్టణంలోని గాంధీనగర్ వీధిలో అభివృద్ధి పనులకు సంబంధించి తన నియోజకవర్గ అభివృద్ధి నిధులు(సిడిపి) నుండి పది లక్షల రూపాయల నిధులను సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మంజూరు చేశారు. ఈ నిధుల మంజూరుకు సంబంధించిన ఉత్తర్వుల ప్రతులను మెదక్ ఏఎంసీ చైర్మెన్, పురపాలక మాజీ చైర్మెన్ బట్టి జగపతి ఆధ్వర్యంలో వచ్చిన గాంధీనగర్ నాయకులకు ఎమ్మెల్సీ ఆదివారం అందించారు. ఈ నిధుల నుంచి గాంధీనగర్‌లోని బుడగ జంగాల బస్తి కమ్యూనిటీ హాల్‌కె ఐదు లక్షలు, మహాత్మా గాంధీ కమ్యూనిటీ హాల్‌కి ఐదు లక్షలు కేటాయించారు. గతంలో గాంధీనగర్లో పర్యటించిన ఎమ్మెల్సీ బస్తీ వాసుల వినతి మేరకు పది లక్షల మంజూరుకు హామీనిచ్చి.. స్వల్ప కాలానికే నిధులు మంజూరు చేయడం పట్ల గాంధీనగర్ వాసులు ఎమ్మెల్సీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంగ నాగేందర్, కొంగోటి సత్యనారాయణ సుంకరి రఘురాం, సత్యనారాయణ, బాజా మల్లేశం, నర్సింలు, గోపాల్, నాగరాజు, నర్సింగరావు, సార మురళి తదితరులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి

- మతోన్మాదన్ని ఓడిస్తేనే కార్మికులకు భవిష్యత్తు
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్



నవతెలంగాణ-పటాన్‌చెరు

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడితేనే కార్మికవర్గానికి భవిష్యత్తు ఉంటుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ అన్నారు. ఆదివారం పటాన్ చెరులోని ఐలా భవన్‌లో జరిగిన కిర్బీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, యూనియన్ గౌరవ అధ్యక్షులు జే మల్లికార్జున్ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడే సంఘం సీఐటీయూ అని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దుయ్యబట్టారు. ఈ విధానాలపైన పోరాటలు ఉధృతం చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. దేశంలో రోజు రోజుకు మతోన్మాదన్ని పెంచి పోషిస్తున్నారని విమర్శించారు, మతోన్మాదంపై పోరాడితేనే అందరికీ భవిష్యత్తు ఉంటుందన్నారు, మతాల పేరు మీద కార్మికులు చీలిపోవద్దన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య, యూనియన్ జనరల్ సెక్రెటరీ విఎస్ రాజులు మాట్లాడుతూ.. సీఐటీయూ ద్వారా పరిశ్రమలో అనేక విజయాలు సాధించమని, భవిష్యత్తులోను సీఐటీయూను ఆదరించాలని కోరారు. సిఐటియు కార్మికులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, కార్మికుల కోసం త్యాగం చేసే చరిత్ర సిఐటియుకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్ష్మణ్, మల్లేష్, నాగప్రసాద్, మహేశ్వర్ రెడ్డి, తలరి శ్రీనివాస్, ప్రభు, ఏడుకొండలు, బీరప్ప, కార్మికులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయకపోవడంతో...

కుటుంబ పోషణ భారమై.. టవరెక్కిన వ్యక్తి



నవతెలంగాణ-మెదక్‌టౌన్

రేషన్ కార్డ్‌లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం లేదని.. వచ్చే రేషన్ బియ్యం సరిపోవడం లేదని.. దీంతో కుటుంబ పోషణ భారమై మెదక్ పట్టణంలోని ఓ వ్యక్తి గాంధీనగర్ శివారులో ఆదివారం విద్యుత్ టవర్ ఎక్కి హల్ చల్ చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. రేషన్ బియ్యం సరిపోకపోవడంతో.. మెదక్ పట్టణంలోని గాంధీనగర్‌లో సమీర్ అనే వ్యక్తి నివాసముంటున్నాడు. అయితే రేషన్ కార్డుల కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాకపోవడంతో.. పోషణ భారమై ఆదివారం మధ్యాహ్నం గాంధీనగర్ శివారులోని విద్యుత్ టవర్ ఎక్కాడు. విషయం తెల్సుకున్న పోలీసులు, స్థానికులు అక్కడి చేరుకుని.. టవర్ దిగాలని బాధితుడికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ అతడు అలాగే సుమారు గంటపాటు టవర్ పైనే వున్నాడు. తన అభిమాన నాయకుడు మ్యాడం బాలకృష్ణ వచ్చే వరకు టవర్ దిగేది లేదని స్పష్టం చేశాడు. దీంతో టీపీసీసీ ప్రతిని ధులు మ్యాడం బాలకృష్ణ అధికారులుతో మాట్లాడి మసస్య పరిష్కరిస్తామని చెప్పడంతో బాధితుడు టవర్ దిగాడు. అనంతరం అతడు మాట్లాడుతూ.. తాను ఆటో నడిపించు కుంటూ బతుకుతున్నానని.. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారుతున్నదన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారులకు విన్నవించినా పరిష్కరించడం లేదని వాపోయాడు. అనంతరం మ్యాడం బాలకృష్ణ మాట్లా డుతూ.. సమీర్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాన న్నారు. అధికారులతో మాట్లాడి రేషన్ కార్డు ఇప్పిస్తానని చెప్పారు. అప్పటి వరకు కుటుంబపోషణకు ఆర్థిక సాయం అందిస్తానన్నారు.

వీవోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి







నవతెలంగాణ-పెద్దశంకరంపేట

ఐకేపీ వీవోఏలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో వీవోఏలు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ సమ్మెకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ ఆదివారం సంఘీభావం తెలిపి మాటాడారు. వీవోఏల న్యాయబద్ధమైన తొమ్మిది డిమాం డ్లను ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలన్నారు. గత 20 ఏండ్లుగా గ్రామాల్లో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతీ సంక్షేమ కార్యక్రమాల విజయవంతానికి వారు కృషి చేస్తున్నారన్నారు. గత 34 రోజులుగా నిరవధిక సమ్మె నిర్వ హిస్తూ ఉంటే.. ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం మండలా అధ్యక్షురాలు రాజేశ్వరి, వీవోఏలు రమా, స్వరూప, పుష్ప, విజయలక్ష్మి శంకర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : ఐకేపీ వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారానికి 35 వ రోజుకు చేరింది. ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదని వీవోఏలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని కోరుతున్నారు. తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26000 ఇవ్వాలన్నారు. ఐకేపీ వీఓఏల అధ్యక్షులు మల్లయ్య, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి విజయ, వీఓఏలు అర్షియ, సుప్రియ, మానస లక్ష్మణ్, లాయక్ అలీ, వీరమని, అశోక్, లక్ష్మి, సునిత, అశోక్, గోపాల్, రేణుక, వాసవి పాల్గొన్నారు.

నారాయణఖేడ్ : ఖేడ్‌లో నిరవధిక సమ్మెలో వీవోఏల డివిజన్ కన్వీనర్ రవి మాట్లాడుతూ.. వీఓఏల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. వీవోఏలకు కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. వీవోఏలు రవి రమేష్, మహిపాల్, అశోక్, హన్మారెడీ, గోపాల్, మొగులప్ప, శివారెడ్డి, సాయిలు, ప్రశడ్ పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి



నవతెలంగాణ/తూప్రాన్‌రూరల్ (మనోహరాబాద్)

ఇంటింటికి తప్పనిసరిగా ఇంకుడు గుంతలను కట్టుకుని పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలనని మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ అన్నారు. మండలంలోని కూచారం గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సోఫ్‌పిట్ పనులను ఆదివారం ప్రారంభించి.. అనంతరం నేచర్ ఐకాన్ యూత్ చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుంటే దాంతో మురుగు నీరు లేకుండా పరిసరాలు పూర్తి శుభ్రంగా ఉంటాయన్నారు. అంతేకాకుండా మురుగు నీరు రోడ్డుపైకి రాకుండా ఉండడమే కాకుండా అంటు వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. మురుగు నీటితో ఈగలు, దోమలు పెరిగిపోయి వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుదని ప్రతి ఒక్కరు అవగాహనతో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే గ్రామంలో గ్రామ స్వచ్ఛతే లక్ష్యంగా నేచర్ ఐకాన్ యూత్ చేపట్టిన స్వచ్ఛభారత్ 266వ కార్యక్రమంలో యువత, అధికారులతో కలిసి పాల్గొన్నారు. యువత చేపడుతున్న స్వచ్ఛభారత్ మండలానికే ఆదర్శంగా ఉన్నట్టు యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, గ్రామ సర్పంచ్ జక్కిడి నరెందర్‌రెడ్డి(బుల్లెట్‌రాజు), ఏపీవో ఆదినారాయణ, ఎంపీవో లక్ష్మినర్సింలు, కార్యదర్శి వేణుగోపాల్‌లతో పాటు నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పేదింటి వధువుకు పుస్తెమెట్టెలు అందజేత

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని బచ్చురాజ్‌పల్లి గ్రామానికి చెందిన రామావత్ రవీందర్, బికి దంపతుల కూతురు వివాహానికి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కనగారి లింగం గౌడ్ చేతుల మీదుగా పుస్తెమెట్టెలు అందించారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి పంజా మహేందర్,పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, మాజీ ఉపసర్పంచ్ పుల్యా నాయక్, యూత్‌అధ్యక్షుడు రమావత్ వినోద్, ఎస్టి సెల్ అధ్యక్షులు బాబు,భూమాగౌడ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీకి చిత్రపటానికి నివాళ్లర్పించిన కత్తి కార్తీక గౌడ్

నవతెలంగాణ-నార్సింగి

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్బంగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ తమ ఆఫీసులో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్తీక మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువ లేనివాన్నరు. తుది శ్వాస వరకు దేశం కోసం అవిశ్రాంతంగా శ్రమించిన ధీరుడు అని కొనియాడారు. అనంతరం ఆయన స్మారకార్థం దుబ్బాక గవర్నమెంట్ హాస్పిటల్‌లో పేషంట్లకు పండ్లు, జ్యూస్, బిస్కెట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొత్త దేవిరెడ్డి, భూపాల్ గౌడ్, టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కర్నాల శ్రీనివాసరావు, శేఖరం, ఆమోస్, ఎల్లం, రాజు తదితరులు పాల్గొన్నారు.

4
నవతెలంగాణ
సిద్దిపేట
సోమవారం 22 మే 2023



లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సన్మానం



నవ తెలంగాణ కొండపాక

జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కొండపాక మండల వీఆర్ఏలు ఆదివారం దుద్దెడలో శాలువాతో ఘనంగా సన్మానించారు. రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న వీఆర్ఏలకు పే స్కేల్ ఇస్తూ, ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులరైజ్ చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల వీఆర్ఏలు హర్షం వ్యక్తం చేశారు. పలుమార్లు వీఆర్ఏల సమస్యలను వారు అందించిన వినతి పత్రాల ద్వారా మంత్రి హరీష్ రావు, సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి వీఆర్ఏల సంక్షేమానికి కృషి చేసిన లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి వీఆర్ఏలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, కొండపాక ఉప సర్పంచ్ ఆరె భాస్కర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మంద శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకుడు ప్రశాంత్, నాయకులు యాదగిరి, నవీన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న ఆదివారం ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రజిత మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్ సెంటర్‌లో ఇంటి వద్ద చాలా రోజుల నుండి వాడుకొని వస్తువులను తీసుకువస్తే రెడ్యూస్ రీయుస్, రీ సైక్లింగ్ చేసి పంపిస్తారని తెలిపారు. జూన్ 5 వరకు సెంటర్ ఉపయోగంలో ఉంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోమటి స్వర్ణలత , ఐలేని శంకర్ రెడ్డి,కోఆప్షన్ సభ్యులు యండి అయూబ్, కమిషనర్ సుంకే రాజమల్లయ్య , ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ , నరేష్ ,రాజమౌళి, మెప్మా ఆర్పి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ వివాహానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-తొగుట

ఆడబిడ్డ వివాహానికి బియ్యం అందజేశామని సర్పంచ్ మంగ రేణుకా నర్సింలు తెలిపారు. ఆదివారం మండలంలోని లింగంపేట గ్రామంలో నిరు పేద కుటుంబానికి చెందిన యాసరేణి రాజయ్య కూతురి వివాహానికి సర్పంచ్ మంగ రేణుక నర్సిం లు క్వింటాలు బియ్యం అందజేశమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి సుదర్శన్,వార్డ్ సభ్యులు దనుంజయ,నాయకులు గొడుగు ఐల య్యకొలుగురు కరుణాకర్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే గజ్వేల్ అభివృద్ధి

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవ తెలంగాణ- గజ్వేల్

సీఎం కేసీఆర్ తోనే గజ్వేల్ అభివృద్ధి సాధ్యపడిందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో టీవీల్ రెడీమేడ్ వ్యాపార సంస్థను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నుండి సీఎం కేసీఆర్ పోటీ చేస్తారని ఇందులో ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు. రూ.వేల కోట్లతో అన్ని రంగాల్లో తీర్చిదిద్దిన ఆయనకు ఇక్కడి ప్రజలు బ్రహ్మరథం పట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. విద్య, వైద్యం, రవాణా రోడ్లు, వ్యాపార, వాణిజ్య రంగాలలో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్ గజ్వేల్‌ను మరో ఐదు దశాబ్దాలు ముందుకు తీసుకెళ్లినట్లు చెప్పారు. ఎవరు ఊహించని విధంగా రైల్వే లైన్ నిర్మాణం, రీజనల్ రింగ్ రోడ్డు, సమీకృత మార్కెట్, మహతి ఆడిటోరియం, ఎడ్యుకేషన్ హబ్, వివిధ యూనివర్సిటీలు తదితర వాటిని మంజూరి చేయించడంతో పాటు త్వరితగతిన పూర్తి చేసిన



ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీల నేతల మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ఎవరెన్ని కుట్రలు పన్నిన మరో 20 ఏళ్ల వరకు రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో కొనసాగడం ఖాయమని వివరించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పూడెం కృష్ణారెడ్డి , మాజీ కోఆప్షన్ షరీఫ్ , నేతలు శివకుమార్ , నిమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు రంజిత్ రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గత రెండు వారాలుగా చేర్యాల మండల కేంద్రంలో అడ్మిషన్స్ తీసుకుంటున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ మహర్షి పేరుతో శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం అడ్మిషన్లు తీసుకుంటుందని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించినా జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదని, కార్పొరేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ అధికారులు అమ్ముడుపోయారా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయకుండా కార్పొరేట్ విద్య సంస్థలను ఎందుకు తనిఖీలు చేయడం లేదన్నారు.వెంటనే మహర్షి పేరుతో నడుపుతున్న శ్రీ చైతన్య పై



చర్యలు తీసుకోవాలని లేనియెడల జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సాయిరాం, రాకేష్ రెడ్డి, అరవింద్, శేఖర్, రాజు పాల్గొన్నారు.

నిరుపేదకు పుస్తె మట్టెల అందజేత



నవ తెలంగాణ - సిద్దిపేట

ఒకటోవార్డు లింగారెడ్డి పల్లి లో బోనాల కనకయ్య కుమార్తె రేఖ వివాహానికి సిద్దిపేట జిల్లా ఖోఖో సంఘం అధ్యక్షులు తళ్ళా నరసింహ రెడ్డి పుస్తెమట్టెలు అందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కాయిత నర్సింలు, తాటికొండ పర్శరములు, కొల్ల మహిపాల్ రెడ్డి, పిన్నింటి రాజిరెడ్డి, దమ్మ సంతోష్ రెడ్డి, పుర్మ రాంరెడ్డి, అశోక్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

2న రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలు

నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ నిరుద్యోగ యువత కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా జూన్ 2 న నిర్వహించే రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ పాల్గొనాలని ఎన్ యస్ యూ ఐ సిద్దిపేట జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్, ర్యాషాద్ కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగులు అర్హులని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి నియోజకవర్గనికి బహుమతులు ప్రకటించడం జరిగిందన్నారు . మొదటి బహుమతి ల్యాప్ టాప్, రెండవ బహుమతి స్మార్ట్ ఫోన్, మూడవ బహుమతి ట్యాబ్ , నియోజకవర్గనికి ప్రోత్సాహక బహుమతులు పది స్మార్ట్ వాచులు, పది ఇయర్ ప్యాడ్లు, పది హార్డ్ డ్రైవులు, పది ఇయర్ బ్యాంకులు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు.119 నియోజకవర్గంలో ప్రతి నియోజకవర్గంలో మహిళా టపార్లకు ఒక ఎలక్ట్రానిక్ స్కూటర్ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ కాంపిటీషన్ కి 16 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు యువత 7661899899 గల నెంబర్ కు మిస్ కాల్ ఇవ్వడం ద్వారా రిజిస్ట్రేషన్ వెబ్ లింక్ ను ఎస్ఎంఎస్ ద్వారా పొంది , తమ వివరాలను వెల్లడించి కాంపిటీషన్లో పాల్గొనవచ్చు అని తెలిపారు. రిజిస్ట్రేషన్ చివరి రోజు జూన్ 1 వరకని, ఈ పరీక్ష జూన్ 2న ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు రాయవచ్చుని, 60 ప్రశ్నలకు 60 నిమిషాల సమయం ఉంటుందని తెలిపారు. యువత పెద్ద ఎత్తున పాల్గొలాని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు వహబ్ పాల్గొన్నారు.





నవతెలంగాణ ములుగు: స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ ఆన్లైన్ క్విజ్ పోటీలను ములుగు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో టి పి సి సి ప్రధాన కార్యదర్శి పొట్నాక్ ప్రమోద్ కుమార్ ఇంచార్జ్ గాజ్వెల్ నియోజకవర్గంలో ప్రారంభించారు. ములుగు మండల పార్టీ అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పొట్నాక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో యూవకులు ఉద్యోగాలు వస్తాయన్న ఆశలో తెలంగాణ కోసం ప్రాణాలు ఇచ్చిన యూవకుల పోరాటం తో తెచ్చుకున్న తెలంగాణ అప్పుల తెలంగాణా గా మరియు నిరుద్యోగ తెలంగాణ మారింది ఆనాడు 15లక్షల నిరుద్యోగులు ఉంటే నేడు 30 లక్ష లకు చేరుకుందన్నారు. ఈ నిరుద్యోగన్ని తొలగిఛాలంటే రాష్టం లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి తెచ్చుకోవాలని పిలువు నిచ్చారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ముచ్చల మనోజ్ యాదవ్ షేక్ మజర్ పాషా బాలేశ్వర్ కర్ణాకర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, బురం గణేష్ యాదవ్ నాయుమోద్ది నరేందర్ రెడ్డీ మహేందర్ సంజీవ్ పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవ తెలంగాణ-మద్దూరు

దూళ్మిట్ట మండలం తొర్నాల గ్రామానికి చెందిన బొద్దుల మహేష్ క్యాన్సర్ వ్యాధితో మృతి చెందడంతో మృతుని కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ పరామర్శించి రూ.పది వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో రచ్చ కాళిదాసు, గోనేపల్లి పర్సరాములు, గోనెపల్లి రమేష్, రచ్చ శ్రీను, బింగి నాగభూషణం, రచ్చమురళి, రచ్చ కనకయ్య, మాదాసు సంతోష్, స్వర్గం సాంబయ్య, రచ్చ మల్లేశం, రచ్చ మహాదేవ్, చింతల వేణు,అరె బాపూరాజ్, చొప్పరివెంకటేష్, గుండె రాజు, గుండె అజయ్, ఉదయ్ కుమార్, నరేందర్, నాగరాజు పాల్గొన్నారు.

దుబ్బాకపై వివక్ష సరికాదు



నవ తెలంగాణ మిరుదొడ్డి

దుబ్బాక నియోజకవర్గంపై మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్ రావులు వివక్ష ధోరణి అవలంబిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం పెద్ద చేప్యాల లో 69వ రోజు ఆత్మగౌరవ యాత్ర లో భాగంగా గడప గడప తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిధిలో సోలార్ యంత్రాల బిగింపుకు సంబంధిత అధికారులు సర్వే చేస్తున్నట్లు ప్రజలు విన్నవించుకున్నారు. మహేందర్ రెడ్డి, హర్షద్, కన్నా రెడ్డి, స్వామి, సామిల్, అక్బర్ ఉన్నారు.

పిలుపునిచ్చారు. నాయకులు లింగాల నర్సింలు, కొంకటి బాబు, కందికట్ల కిషన్, నాగిళ్ల రవీందర్, గండిపల్లి సంతు, దమ్మ గళ్ళ బిక్షపతి, కందికట్ల సామేలు, దేవులపల్లి నితిన్ పాల్గొన్నారు.

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని విమర్శించే స్థాయి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి లేదు



నవ తెలంగాణ మిరుదొడ్డి

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డికి లేదని కోఆప్షన్ సభ్యులు హైమద్ అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో వారు మాట్లాడారు. అలవాల గ్రామ అధ్యక్షులు ప్రసాద్, రమేష్, ప్రభాకర్, దిలీప్, మల్లయ్య పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ ములుగు

రోటరీ క్లబ్ గజ్వేల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్నసాగర్ గ్రామంలో గూడెం నరసయ్య అనారోగ్యంతో మరణించారు. ఆర్థిక పరిస్థితి బాగాలేని కారణంగా రోటరీక్లబ్ ఆఫ్ గజ్వేల్ ముందుకొచ్చి వారికి ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలు అందించారు. ఎక్కడ సమస్య ఉన్న చెప్పిన వెంటనే స్పందిస్తున్న రోటరీ సభ్యులందరికీ ధన్యవాదాలు అని బాపురెడ్డి తెలిపారు

మృతి చెందిన కుటుంబానికి పరామర్శ



నవ తెలంగాణ మిరుదోడి

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కంచం రాములు కుటుంబాన్ని గ్రామ ఉపసర్పంచ్ పరశు రాములు ఆదివారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. రెడ్డి యాదవ రెడ్డి, సంఘం సభ్యులు బాలయ్య, కానుగంటి భానుచందర్, పాలమాకుల అంజ గౌడ్, యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు



నవ తెలంగాణ - సిద్దిపేట

కులవృత్తులను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కుమ్మర్ల సంఘం జిల్లా అధ్యక్షులు దరిపల్లి శ్రీను తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తిదారులను ప్రోత్సహిస్తూ రూ.లక్ష సహాయం అందజేస్తామని ప్రకటించిన సందర్భంగా జిల్లా కుమ్మర్ల సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఆదివారం మెల్లామాంబ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు నార్లపురం తిరుపతి, రవీందర్, నార్లపురం రామ్మోహన్, నెల్లుట్ల విజయ్ , కొలిపాక సంపత్, రేణికుంట రమేష్, శనిగరం మహేష్, వర్కోలు రాములు, రాంచంద్రం ,దరిపల్లి నాగరాజు , దరిపల్లి ప్రసన్న గోవిందారం అజయ్, దరిపల్లి వెంకటేష్, యసరేని రమేశ్ , రేణికుంట రాము, తిరుపతి, రాజు, పర్శరాములు, సామనపల్లి వేంకటేశ్ ,వర్కోల్ మల్లేశం పాల్గొన్నారు.

వైభవంగా ఎల్లమ్మ కల్యాణోత్సవం



నవతెలంగాణ-తొగుట

ఎల్లమ్మ జమదగ్ని కల్యాణోత్సవం అంగరంగ వైభ వంగా ప్రారంభమైంది. ఆదివారం మండలంలోని పెద్ద మసాన్ పల్లి గ్రామంలో గౌడ కుల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ జమదగ్ని కల్యాణోత్సవం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. సప్తమ సిద్ధోగా ఆహ్వానం 35 వ సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆదివారం నుండి మంగళవారం వరకు ఉత్సవాలు కొనసాగు తాయి. కల్యాణోత్సవాని ముఖ్య అతిథులుగా ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీని వాస్ రెడ్డి లు విచ్చేస్తారని గౌడ్ సంఘం సభ్యులు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుజురాబాద్ లోనీ వెంకట సాయి గార్డెన్ లో ఆదివారం జిల్లెల్లగడ్డ గ్రామానికి చెందిన మంగ శ్రీధర్ రావుల కూతురు వివాహానికి హాజరైన హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లెల్లగడ్డ సర్పంచ్ లావుడ్యా స్వరూపలింగయ్య నాయక్, మాజీ సర్పంచ్ లావుడ్యా విజయ, లావుడ్యా దూబ్ సింగ్ , లావుడ్యా సంపత్, లావుడ్యా రమేష్ పాల్గొన్నారు.

కులవృత్తులలో గౌడ వృత్తిని చేర్చాలి



నవ తెలంగాణ రాయపోల్

తెలంగాణ ప్రభుత్వం కనుమరుగై పోతున్న కుల వృత్తులను ప్రోత్సహించాలని సీఎం కేసీఆర్ కులవృతలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక స్వాలంబన కోసం నూతన పథకాన్ని ప్రవేశ పెట్టడం స్వాగతిస్తూనే గౌడ కుల వృత్తిని బీసీ కువృత్తులలో చేర్చాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు అహ్మదీపూర్ రాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బీసీల ఆర్థిక అభివృద్ధి కోసం వినూత్న పథకాలను ప్రవేశపెట్టడం హర్షనీయమన్నారు. ఈత, తాటి, ఖర్జూర వనాలను పెంచుతూ గీతా వృత్తి కులవృత్తిగా జీవనోపాధితో జీవిస్తున్నామని గీతా కార్మికులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో ఈత, తాటి, ఖర్జూర మొక్కలను పెంచాలని గ్రామాలలో ప్రభుత్వ స్థలాలలో, ఆసక్తి ఉన్న రైతులకు వ్యవసాయ భూములలో ఈ వనాలను పెంచే విధంగా కృషి చేయాలన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు సంజీవని



నవతెలంగాణ-తొగుట

సీఎం సహాయనిధి నిరుపేదలకు సంజీవని ఉప సర్పంచ్ పెద్ది బాల కిషన్, ఎంపీటీసీ గణపురం కల్ప న మల్లేశం అన్నారు. ఆదివారం మల్లన్నసాగర్ ముంపు గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ వేముల గట్ గ్రామానికి చెందిన బండ్ల నరేష్ కు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.30 వేల విలువగల చెక్కును అందచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఘనపురం నర్సింలు,వార్డ్ సభ్యులు నాగని నాగయ్య, బీఆర్ఎస్ గ్రామ నాయకులు పల్లిపాటి కనక గౌడ్, ఎర్రన్న గారి పురుషోత్తం రెడ్డి,కోట బాబు,బండ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు పరిశీలించిన చైర్మన్



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని మూడవ వార్డులోని తెలంగాణ కాంప్లెక్స్ లో జరుగుతున్న సీసీ రోడ్డు, సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులను ఆదివారం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న పరిశీలించారు. పనులలో నాణ్యత ఉండాలని, పనులలో వేగం పెంచేల చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోమటి స్వర్ణలత, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న , ఐలేని శంకర్ రెడ్డి,యండి అయూబ్ , కమిషనర్ రాజ మల్లయ్య , జాలిగాం శంకర్ ,నరేష్, రాజమౌళి, జవాన్ ,గడపె సారయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రవాస్ యువ ములాఖాత్‌కు తరలిన నాయకులు



నవతెలంగాణ ములుగు

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం గజ్వేల్ లో ప్రైవేటు ఫంక్షన్ హాల్ ప్రవాస్ యువ ములాఖాత్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ములుగు నుండి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ధరం గురువారెడ్డి గజ్వేల్ ఇంచార్జ్ కొడిత్యాల రాములు జిల్లా కార్యదర్శి మన్నే శ్రీనివాస్ ముదిరాజ్ కిసాన్ మోర్చా కార్యదర్శి బబ్బూరి స్వామి గౌడ్ ఓబీసీ ములుగు మండల అధ్యక్షుడు కే వెంకట్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు బి స్వామి రెడ్డి బి రవి గౌడ్ ఎన్ భాస్కర్ జి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

వజ్రోత్సవాలతో పూర్వ విద్యార్థుల్లో ఐకమత్యం: ఎమ్మెల్యే సతీష్‌కుమాం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

వజ్రోత్సవాలు పూర్వ విద్యార్థుల్లో చైతన్యం తో పాటు ఐకమత్యాన్ని పెంచిందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 1974-75 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఏర్పాటుచేసిన పాలరాతి సరస్వతి విగ్రహన్ని ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి ఆశీస్సులు విద్యార్థి లోకానికి ఉండాలని, తద్వారా మేధా సంపత్తిని పెంచుకోవచ్చని అన్నారు. 75 సంవత్సరాల వజ్రోత్సవాలు సప్తాహంతో ముగియలేదని ఏడాది పాటు పూర్వ విద్యార్థి సమ్మేళనాలతో ఇతర కార్యక్రమాలతో కొనసాగుతాయని అన్నారు. హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, వైస్ చైర్మన్ ఐలేని అనిత, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, హుస్నాబాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనీలా, వజ్రోత్సవ కమిటీ కన్వీనర్ కొండ లక్ష్మణ్, వజ్రోత్సవాల సప్తోత్సవ కన్వీనర్లు, ఎక్సైజ్ ఉప పర్యవేక్షకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లింగమూర్తి, స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షులు శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిత్తారి రవీందర్ 1974- 75 బ్యాచ్ పూర్వ విద్యార్థుల కన్వీనర్ కొత్తపల్లి దేవేందర్ పాల్గొన్నారు.

23న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సమావేశం



నవతెలంగాణ- నంగునూరు

ఈ నెల 23న హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ టెక్నాలజీ ఆడిటోరియంలో జరిగే రాష్ట్ర కమిటీ సమావేశానికి సిద్దిపేట జిల్లా నుండి ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ మాదిగ

వధూవరులను ఆశీర్వదించిన మంత్రి



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సోమిరెడ్డి , సారయ్య పాల్గొన్నారు.

దళితుల ఐక్యత అభ్యుదయానికి కృషి చేయాలి



నవ తెలంగాణ మిరుదొడ్డి

దళితుల ఐక్యత అభ్యుదయానికి అన్ని రంగాల వర్గాల వారు కృషి చేయాలని దళిత ఆత్మీయ సమ్మేళన కమిటీ కన్వీనర్ ఆశ యాదగిరి అన్నారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట- భూంపల్లి మండల కేంద్రంలోని ఎస్ బి ఆర్ వేడుక మందిరంలో ఈ నెల 30 న నిర్వహించే దుబ్బాక నియోజకవర్గం దళిత ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. మిరుదొడ్డి మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ దళితుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. హక్కుల సాధనకు ప్రతి ఒక్కరు చేయూతన అందించాలన్నారు. దళిత సంఘాల ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు కన్వీనర్ శ్రీనివాస్, కొ కన్వీనర్లు శ్రీరాములు, నితిన్, యాదగిరి, నాయకులు లింగం, దార మల్లయ్య, చంద్రం పాల్గొన్నారు.

గ్యాదర్ కిషోర్ నోరు అదుపులో పెట్టుకోవాలి



నవ తెలంగాణ- గజ్వేల్

అహంకారంతో ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు నాలుక చీరేస్తారని ఎం.ఎస్.పి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మల్లిగారి యాదగిరి, ఎమ్మెస్ పి జిల్లా కో కన్వీనర్ మైసరాములు అన్నారు. గజ్వేల్ లో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ దళిత బంధు విషయంపై ఎమ్మార్పీఎస్ నాయకులను కొడుకులంటూ అవమానపరిచిన ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్ తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తుంగతుర్తిలో ప్రజల విశ్వాసం కోల్పోయి అసహనంతో ఉన్న కిషోర్ ప్రజల కోసం పోరాడుతున్న నాయకులను అవమానపరుస్తున్నాడని అన్నారు. అహంకారం, బలుపు, అధికార మదం తగ్గించుకొని మాట్లాడకపోతే తీవ్ర మూల్యం చెల్లించుకొక తప్పదని హెచ్చరించారు. గ్యాదరి కిషోర్ అవినీతికి, అక్రమాలకు, ఇసుక దందాకు, చిల్లర రాజకీయాలకు రాష్ట్రంలో కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నాడని అన్నారు. ప్రజాప్రతినిదిగా హుందాగా మాట్లాడాల్సిందిపోయి వీధి రౌడీలా ప్రవరిస్తున్నాడని అన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలు నాలుక చీరేస్తారని అని హెచ్చరించారు. తుంగతుర్తిలో అత్యదిక ఓట్లు కలిగిన మాదిగలను అవమానించిన కిషోర్ కి వచ్చే ఎన్నికల్లో మాదిగలే రాజకీయ ఘోరీ కడతారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే స్పందించి గ్యాదరి కిషోర్ ను పార్టీ లో నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో టికెట్టు ఇవ్వొద్దని హెచ్చరించారు.గ్యాదరి బహిరంగ క్షమాపణలు చెప్పకపోతే గ్యాదరి కిషోర్ నియోజకవర్గంలో తిరుగలేడని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు అంజనేయులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన సర్పంచ్



నవ తెలంగాణ- మర్కుక్

మర్కుకు మండలం ఎర్రవల్లి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జాలని రాజ్ కుమార్, లావణ్య వివాహానికి మర్కుక్ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు జాలని యాదగిరి, పాపుల రాజు, నవీన్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేధిస్తున్నాడని పాత్రికేయుడిపై ఫిర్యాదు చెయి?

- అక్రమాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీసీకి అధికార పార్టీ నాయకుడి పురమాయింపు?
- సీసీని రక్షించే యత్నంలో అధికార పార్టీ నాయకుడి మర్మమేంటి!

నవతెలంగాణ-బెజ్జంకి

ఐకేపీ సీసీ పలు అక్రమాలకు పాల్పడుతూ బెదిరిస్తున్నారని, వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పని చేసిన పలువురి మహిళ సంఘాల సభ్యుల ఆరోపణల ప్రకారం నవతెలంగాణ దిన పత్రిక పలు వార్తలను ప్రచురించింది. సంబంధిత అధికారులు స్పందించి మండల పరిధిలోని బేగంపేట, పెరుకబండ గ్రామంలోని స్థానికుడి ఫిర్యాదు మేరకు ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో వెలుగు చూసిన అక్రమాలపై హుస్నాబాద్ డివిజన్ ఆడిటర్ ప్రసాద్ రికార్డులను తనిఖీలు చేసి విచారణ చేపట్టారు. విచారణలో వెలుగుచూసిన అక్రమాలపై విచారణ అధికారి నివేదిక రూపొందించి సంబంధిత జిల్లాధికారికి సమర్పించారు. ఇంతవరకు అధికారులు విధుల్లో వహించిన శ్రద్ధ, వ్యవహరించిన తీరు బాగానే ఉన్న నివేదిక ప్రకారం చర్యలు చేపట్టడంలో జాప్యం చేస్తున్నారు. అధికార పార్టీ నాయకుల అండదండలు సీసీకి మెండుగా ఉన్నాయని గ్రహించిన అధికారులు భయభ్రాంతులకు గురై చర్యలు చేపట్టడంలో తలొగ్గుతున్నారేమోనని గుండారం క్లస్టర్ గ్రామాల్లో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సత్వర చర్యలు చేపట్టడంలో అధికారులు వెనుకంజ వేయడాన్ని ఆసరాగా చేసుకుని ఐకేపీ సీసీ అధికార పార్టీ నాయకుల అండదండలను కూడగట్టుకుని తను విధులు నిర్వర్తించిన క్లస్టర్ గ్రామాలను విడిచివెళ్లకుండా యథావిధిగా మళ్లీ విధులు నిర్వహించే యత్నంలో నిమగ్నమైనట్టు తెలుస్తోంది. సంబధిత జిల్లాధికారులు తనపై చర్యలు చేపడితే తనతో పాటు తోటి ఐకేపీ సిబ్బందిని సైతం బలిచేయడానికి వేనుకాడబోనని భయభ్రాంతులకు గురిచేస్తున్నట్టు వినికిడి. కొనుగోలు కేంద్రంలో పనిచేసిన మహిళ సంఘాల సభ్యుల ఆరోపణల మేరకు ఐకేపీ సిబ్బంది అక్రమాలపై వార్తలు ప్రచురించిన పాత్రికేయుడిపై నిరాధారమైన ఆరోపణతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించేలా మండల కేంద్రానికి చెందిన ఓ అధికార పార్టీ నాయకుడు సీసీని పురమాయిస్తున్నట్టు సమాచారం. అధికారుల విచారణలో పలు అక్రమాలు ఎదుర్కొంటున్న సీసీని రక్షించడానికి అధికార పార్టీ నాయకుడు యత్నించడంలో మర్మమేంటని పలువురు ఆశ్చర్యపోతున్నారు. ఆడిటర్ ప్రసాద్ విచారణ నివేదికపై జిల్లా ఏడీపీ రవీందర్ రావును వివరణ కోరగా పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నామని, త్వరగా చర్యలు చేపడుతామని తెలిపారు. విచారణ నివేదిక ప్రకారం సీసీపై అధికారులు ఇప్పటికైనా సత్వర చర్యలు చేపడుతారో? లేక అధికార పార్టీ నాయకుడికి తలొగ్గి ఇంకేంతకాలం జాప్యం చేస్తారో వేచి చూడాలి.